జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం 11-6-2024
పేజీలు :8



# భూకబ్జా దారుల పై చర్యలు తీసుకోండి

- ఎస్సీ ఎస్టీ జాతీయ కమిషన్ ను ఆశ్రయించిన బాధితులు
- కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించండి
- విలేకరుల సమావేశం లో వెంకటాయ పాలెం బాధితులు

4 లో

# "గ్రీవెన్స్ డే" లో వచ్చిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి జూన్ 10 ప్రజా జ్యోతి :** "గ్రీవెన్స్ డే"లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులకు ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం, గ్రామం నుండి నేలమలిఏసుబాబు, తనకు సర్వే నెంబర్ 133/5లో గల 0.20 ఎకరాల భూమిని వేరే వ్యక్తి ఆక్రమించుకున్నారని, న్యాయం చేయగలందులకు కోరగా, మండల తహశీల్దార్ ను తగుచర్యకై ఆదేశించారు. వేంసూరు మండలం ఎర్రగుంటపాడు నుండి వాసం లక్ష్మయ్య, తనకు 2 ఎకరాల భూమికి పాస్ పుస్తకం ఉన్నట్లు, అట్టి భూమి సర్వేకు దరఖాస్తు చేసినట్లు, సర్వే చేయించగలందులకు కోరగా, సర్వే అండ్ ల్యాండ్ ఏడి ని తగుచర్యలకై ఆదేశించారు. ఎర్రుపాలెం మండలం మామూనూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో తమకు వృత్తి, నైపుణ్య పరీక్షలు నిర్వహించి సభ్యత్వం ఇప్పించగలందులకు కోరగా, జిల్లా మత్స్య శాఖ ఏడి ని పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ అన్నారు. శ్రీరామ్ నగర్, ఖమ్మం కు చెందిన కొత్తపల్లి శ్రీనివాసరావు, తనకు చింతకాని మండలం పాతర్లపాడు లో సర్వే నెం లు 19, 19/ఇ లో 2.04 కుంటల భూమి ఉన్నట్లు, పట్టాదారు కాలంలో, అనుభవదారుని కాలంలో తన తండ్రి పేరుకు బదులుగా ఇతరుల పేర్లు ఉన్నట్లు, ఇట్టి నమోదును సవరించవలసినదిగా కోరగా, తహశీల్దార్ కు తగుచర్య కై ఆదేశించారు. సత్తుపల్లి నుండి పఠాన్ పాష, తనకు పక్షవాతం వచ్చి, కాలు, చేయి పనిచేయక ఇబ్బందులు పడుతున్నట్లు,

మిగతా 2లో

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**తల్లాడ, జూన్ 10 ( ప్రజా జ్యోతి ):** ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా లారీలో ఖమ్మం నుంచి కాకినాడకు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని తల్లాడలో టాస్కోఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసు ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు టాస్కోఫోర్స్ అధికారులు, తల్లాడ ఎస్ఐ బి.కొండల్రావు సంయుక్తంగా దాడిచేసి స్థానికరింగ్ రోడ్డు సెంటర్లో పట్టుకున్నారు.లారీ లోని 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని,లారీని స్వాధీనం చేసుకొని పౌరసరఫరాలశాఖ అధికారులకు అప్పగించారు. జగ్గయ్యపేటకు చెందిన లారీ డ్రైవర్ బి. రామును అదుపులోకి తీసుకొని లారీలో పట్టుకున్న రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అందజేసి వైరా మార్కెట్ గోడౌన్ లోని ఎం.ఎల్.ఎస్ పాయింట్లు లో దిగుమతి చేసి కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి రామ్ చంద్రరావు, ఆర్ ఐ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని సివిల్ సప్లై అధికారులు హెచ్చరించారు.

# ముళ్ల పొదల్లో భారీగా గంజాయి సంచులు

- స్వాధీనం చేసుకున్న పోలీసులు

**ఖమ్మం క్రైమ్ జూన్ 10 ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో గంజాయి కట్టడికి ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్, పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా అక్రమార్కులు ఏదో ఒక విధంగా గంజాయి అక్రమ రవాణా చేస్తూనే ఉన్నారు. సోమవారం ఖమ్మం పట్టణంలోని కొత్త బస్టాండ్ వెనుక ఉన్న ముళ్ల పొదల్లో గంజాయి లభించడం స్థానికంగా కలకలం రేపింది. కొత్త బస్టాండ్ వెనుక భాగంలో ఉన్న ముళ్ల పొదల్లో గంజాయి దాచిపెట్టారనే సమాచారం మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ సుంకరి రమేష్ సిబ్బందితో కలిసి ముళ్ల పొదల్లో ఉన్న సంచులను బయటకు తీశారు. మూడు సంచుల్లో ఉన్న గంజాయిని తూకం వేయగా 39.5 కిలోలుగా ఉందని సీఐ రమేష్ తెలిపారు. ఈ గంజాయి విలువ రూ. 20 లక్షల మేరకు ఉంటుందని పేర్కొన్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మినా రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# "గ్రీవెన్స్ డే" లో వచ్చిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్





(మొదటి పేజీ తరువాయి)

తనకు వికలాంగుల పెన్షన్ ఇప్పించగలందులకు కోరగా, డిఆర్డీవో ని తగుచర్య కై ఆదేశించారు. పాల్వంచ నుండి ఎండి. అమీనా బేగం, తన కుమారుడు, తన భర్త ఉద్యోగం తీసుకున్నారని, తనను చూసుకుంటానని చెప్పినను, తనను పట్టించుకోవడం లేదని, తన కుమారుని వేతనం నుండి సగం వేతనం ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవో ను తగుచర్య కై ఆదేశించారు. శ్రీరాంనగర్ రోడ్ నెం. 9 నుండి బత్తుల వెంకటేశ్వర్లు, ఉంసలాపురం సర్వే నెం. 55ఈ, 55ఉ, 55ఊ, 55ర, 55రూ, 55లు, 55లూ గల వెంచర్ లకు లే అవుట్ పర్మిషన్ ఉన్నది, లేనిదీ తెలియజేసి, డాక్యుమెంట్లు ఇప్పించగలందులకు కోరగా, డిపిఒ ను తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి, సిహెచ్. వెంకటరమణ, తాను దివ్యాంగుడినని, ఎంఏ, బిఇడి చదివినట్లు, ఉద్యోగం ఇప్పించగలందులకు కోరగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై ఆదేశించారు. ట్రంక్ రోడ్, ఖమ్మం నుండి, జూలకంటి రమణమ్మ, తన భర్త స్వాతంత్ర్య సమరయోధుడిగా పెన్షన్ పొందేవారని, వారు చనిపోయాక ఇబ్బందులు వచ్చాయని, ప్రభుత్వ పథకాలు, ఇంటి స్థలం ఇప్పించగలందులకు కోరగా, కలెక్టరేట్ పర్యవేక్షకుని తగుచర్య కై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు సర్వే నెం. 7, 10, 11, 12 నందు గల భూముల పాస్ బుక్ దారులు ఎన్ఓసి మంజూరు కు కోరగా జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతాండ నుండి బి. సత్యనారాయణ, మున్నేరు బ్రిడ్జి నుండి పెద్దతాండ వరకు వీధి దీపాల ఏర్పాటుకు కోరగా, ఖమ్మం రూరల్ మండల అభివృద్ధి అధికారికి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్లు పెండింగ్ గ్రీవెన్స్ దరఖాస్తులపై సమీక్షించి, వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి. గణేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు కబ్జాకు గురైతే సహించేది లేదు.

**ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్.**

**సత్తుపల్లి జూన్10 ప్రజా జ్యోతి..ఆర్. సి:** చెరువు శిఖాలు కబ్జాకు గురి అయితే సహించేది లేదని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఇరిగేషన్ అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండల ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ వచ్చింది అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెరువులపై ప్రత్యేక డ్రైవ్ చేసి కబ్జాకు గురి అవకుండా చుట్టూ బోర్డర్ ఏర్పాటు చేసేందుకు ఎస్టిమేషన్ ఇవ్వాలని, నియోజకవర్గంలో చెక్ డాములు ఎన్ని అవసరము అనే విషయం తెలియజేయాలని,చెరువు దగ్గర తూములు సరిగా లేవని రైతుల నుండి నాకు కంప్లైంట్ వచ్చిందని దానిని సత్వర పరిష్కారం చేయాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇరిగేషన్ కి సంబంధించి ఏమి కావాలన్నా ఎస్టిమేషన్ తయారు చేసి ఇస్తే వ్యవసాయ శాఖ మంత్రి దగ్గరికి వెళ్లి నిధులు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. చెరువులకు హద్దులు ఏర్పాటు చేసి రాళ్లు పాతాలని సూచించారు.



నీటిపారుదలకు సంబంధించి ఏ సమస్య ఉన్న నాకు తెలియజేయాలని, వ్యవసాయ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి ,డి ఈ లు మరియన్న, వెంకటేశ్వర్లు ,ఏ ఈ లతోపాటు కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,సుబ్బారెడ్డి గాదె చెన్నారావు,ఫక్రుద్దీన్ కమల్ పాషా,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,వెల్లి జగన్మోహన్ రావు,అట్లూరి సత్యనారాయణ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఘనంగా సినీ నటుడు బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి జూన్10 ప్రజా జ్యోతి ఆర్. సి:** తెలుగు సినిమా నటులు హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64 వ జయంతి వేడుకలను సోమవారం పట్టణంలోని రింగ్ సెంటర్లో అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. .ఈ కార్యక్రమంలో వల్లభనేని పవన్, కోనేరు నాని, మట్టా ప్రసాద్, దొడ్డ సురేష్, కొల్లి శ్రీను, ఎర్లగడ్డ వంశీ, సురేష్,జిన్ని, రవి, శ్రీకాంత్, ప్రవీణ్, అద్దంకి అనిల్, ఎస్కే చాంద్ పాషా, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# ఆట అవార్డు అందుకున్న వెనిగళ్ళ రవికుమార్..




**తల్లాడ, జూన్ 10 (ప్రజా జ్యోతి న్యూస్):** అమెరికాలోని అట్లాంటా నగరంలో జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన 18వ ఆటా ( అమెరికా తెలుగు అసోసియేషన్)మహాసభల సందర్భంగా చేతన గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు (ప్రెసిడెంట్) వెనిగళ్ళ రవికుమార్ కు ఆట అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆట ప్రెసిడెంట్ మధు బొమ్మినేని చేతుల మీదుగా అందుకున్నారు. చేతన గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా అమెరికా, భారతదేశం తో పాటు ఏడు దేశాల్లో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్య, వైద్యం, మహిళల సాధికారిక, పర్యావరణ, వివిధ కార్యక్రమాలు గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందించారు. ఈ సందర్భంగా వెనిగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ ఈ అవార్డును చేతన ఫౌండేషన్ లో అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి వాలంట రీలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

# నారాయణ మృతికి నామ నాగేశ్వరరావు సంతాపం

**కుటుంబ సభ్యులకు పరామర్శ**



**ఖమ్మం ప్రతినిధి జూన్ 10 ప్రజా జ్యోతి:** ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బాబాయ్ పుచ్చకాయల నారాయణ ఇటీవల నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామంలో మృతి చెందగా, సోమవారం గ్రామంలో జరిగిన దశ దిన కర్మ కార్యక్రమంలో నామ పాల్గొని, నారాయణ చిత్ర పటానికి పూల మాల వేసి, సంతాపం తెలిపి, నివాలర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన పవి త్రాత్మకు శాంతి కలగాలని నామ దైవాన్ని ప్రార్థిం చారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మ య్య, మరికంటి వేణు బాబు, బాణాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు అభినందనలు తెలుపుతున్న టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు



**సత్తుపల్లి జూన్10 ప్రజా జ్యోతి ఆర్. సి:** ఇటీవల ప్రకటించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను సోమవారం టీ.ఎస్.ఈ డబ్ల్యూ ఐ.డీ.సి చైర్మన్ మువ్వా విజయబాబు హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు చేయూతగా నిలవాలని, పట్టభద్రులు ఎంతో కృషితో మిమ్మల్ని గెలిపించినందుకు వారికి అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కోరారు.

## రహదారిని పరిశీలించిన ఆర్డీఓ.



**ముదిగొండ జూన్10 (ప్రజా జ్యోతి):** మండలపరిధిలో చిరుమర్రి నుండి గోకినేపల్లి వెళ్లే లింకు రహదారిని ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డిఓ) గుంటూరు గణేష్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈసందర్భంగా రహదారిలో కోల్పోతున్న రైతులు భూములు ఆయన పరిశీలించారు.భూములను సర్వే చేయించి ఆర్అండ్బి అధికారులతో మాట్లాడతానని ఆయన రైతులకు తెలిపారు. ఆయన వెంట ఇంచార్జ్ తాసిల్దార్ తిరుమల కరుణాకర్ రెడ్డి,ఆర్ఐలు బందెల ఉషారాణి,ఎస్కే వహీదాబేగం, సర్వేయర్ ఉమామహేష్ పలువురు రైతులు ఉన్నారు.

## గ్రామపంచాయతీలలో తాగునీటి పంపుల సర్వే.



**ముదిగొండ జూన్ 10(ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 25 గ్రామపంచాయతీలలో తాగునీటి పంపులు కనెక్షన్ వివరాలు నమోదును పంచాయతీ సెక్రటరీలు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామాలలో సెక్రట రీలు ఇల్లు, ఇల్లు తిరుగుతూ తాగునీటి పంపుల సర్వేను ప్రత్యేక యాప్ లో ఫోటోతో సహా, వివరాలను నమోదు చేశారు .ఈసర్వేను మండల పంచాయతీ అధికారి పి సూర్యనారాయణ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పదిరోజుల్లో వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని సెక్రటరీలలకు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్మీపురం, బాణాపురం, పమ్మి, కమలా పురం, పంచాయతీ సెక్రటరీలు ఓబినబోయిన రాంబాబు, వేమూరి నాగమణి, నెల్లూరి మణి,మిక్కిలినేని రజిని పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి జూన్ 10 ప్రజా జ్యోతి:** ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రెవిన్యూ అధికారులతో ధరణి, రిజిస్ట్రేషన్ల పెండింగ్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి ఫిజికల్ ఫైళ్ల ఆన్లైన్ అప్లోడ్ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. తహశీల్దార్లు ఫిజికల్ ధరణి ఫైళ్లను అప్లోడ్ చేస్తే, ఆర్డీవోల లాగిన్ కు వస్తాయని, ఆర్డీవోలు పరిశీలించి అదనపు కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. పెండింగ్ స్లాట్ల పరిష్కారం పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు.

# కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

### ఏజెన్సీ ప్రాంత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశవ్ గౌడ్..



**తల్లాడ, జూన్ 10 (ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ ఉద్యమ నాయకులు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించమని, హుజురాబాద్ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని ఏజెన్సీ ప్రాంత గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కంటే కేశవ్ హెచ్చరించారు. సోమవారం తల్లాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక బీసీ ముద్దుబిడ్డ రాజకీయంగా ఎదుగుతుంటే ఓర్వలేక నిందలు వేయడం కౌశిక్ రెడ్డికి తగదన్నారు. మరోసారి తప్పుడు కూతలు కూస్తే యావత్ తెలంగాణ గౌడ సమాజం చూస్తూ ఊరుకోదని, కౌశిక్ రెడ్డిని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కంటే కేశవ్ గౌడ్ ఘాటుగా హెచ్చరించారు. సీనియర్ మంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న పొన్నంపై తప్పుడు ప్రకటనలు మానుకోవాలని హితవు పలికారు. ప్రతి ఎన్నికల్లో ఓటమిని తట్టుకోలేక కాంగ్రెస్ గెలుపును జీర్ణించుకోలేకపోతున్నారని, మరోసారి నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

# నిస్వార్ధపరుడు, నిజాయితీకి మారుపేరు రామస్వామి

### నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ కోప్పుల అశోక్



**తిరుమలాయపాలెం, జూన్ 10, ప్రజా జ్యోతి:** తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం కార్మికుడిగా పనిచేసిన నిస్వార్ధపరుడు, నిజాయితీకి మారుపేరు రామస్వామి అని మాజీ ఎంపీపీ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల అశోక్ అన్నారు రామస్వామి మరణ వార్త తెలిసిన వెంటనే ఆయన పిండిప్రోలు గ్రామానికి చేరుకొని భౌతికాయం పై పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం సిఎస్ఐ చర్చిలో జరిగిన ప్రార్ధన కూడికలో ఆయన పాల్గొని రామస్వామి నిరంతరం దేవుని భక్తుడిగా ఉంటూ కాయ కష్టం చేసి కుటుంబాన్ని పోషించాడని అన్నారు ఆయన మరణం దళితులకు తీరని లోటని చెప్పారు రామస్వామి మృతదేహాన్ని సందర్శించిన టిఎన్జీవో రాష్ట్ర నాయకులు జమ్మి జైపాల్, సిపిఐ ఎంఎల్ నాయకులు కమ్మకోట నాగేశ్వరరావు, పులు గుజ్జు వెంకటస్వామి, యడ్లపల్లి నవీన్, బి ఆర్ఎస్ నాయకులు తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, చామకూరి కిరణ్, చామకూరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పుల్లూరి గోపయ్య కుటుంబానికి అండగా నిలిచిన ఆర్మీ రవి

### ఆపదలో పెద్దకొడుకుల తోడుగా ఉండు: గోపయ్య కుటుంబ సభ్యులు



**తిరుమలాయపాలెం, జూన్ 10, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుద్దవాగుతండా గ్రామపంచాయతీ పరిధిలోని ముజాహిత్ పురంలో పుల్లూరి గోపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆర్మీ రవి దహన సంస్కారాలకు తన వంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే దశదినకర్మకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు ఈ సందర్భంగా గోపయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి శోకసంద్రంలో ఉన్న సమయంలో ఆర్మీ రవి పెద్ద కొడుకుల మమ్ములను ఆదుకున్నాడు. ఆర్మీ రవి చిన్న వయసులోనే మా గ్రామంలోని అందరికీ అన్ని విధాల చేదోడు వాదోడుగా ఉంటున్నందుకు మాకెంతో ధైర్యాన్ని వస్తుందన్నారు... ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ బాణోత్ మోహన్, వీరయ్య, ప్రశాంత్, లక్ష్మయ్య, ప్రభాకర్, వినోద్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని మంత్రిని వేడుకున్న దంపతులు

**తిరుమలాయపాలెం, జూన్ 10, ప్రజా జ్యోతి :** ఇటీవల కురిసిన వర్షాలకు గాలి దుమారానికి ఇల్లు కోల్పోయిన సంఘటన వేదుళ్ల చెరువు గ్రామం లో చోటుచేసుకుంది బాధితుడు ఆదివారం ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వేదుళ్ల చెరువు గ్రామానికి రావడం తో ఇల్లు పూర్తిగా కోల్పోయిన చామకూరి వెంకన్న భారతమ్మ దంపతులు ఇల్లు కట్టుకునే ఆర్థిక స్థోమత లేనందున రేకుల షెడ్డు వేసుకొని భార్య భర్తలు కూలి నాలి పని చేసుకుని జీవిస్తుండగా ఇటీవల కురిసిన వర్షానికి గాలి దుమారానికి ఉన్న రేకుల ఇల్లు కూలిపోవడంతో ఉండటానికి ఇల్లు లేదని ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇప్పించాలని వారు మంత్రిని వేడుకున్నారు.



# భూకబ్జా దారుల పై చర్యలు తీసుకోండి



**ఖమ్మం జూన్ 10 ప్రజా జ్యోతి:** రఘునాధపాలెం మండలం, వి. వెంకటాయ పాలెం గ్రామం లోని సర్వే నెంబర్ 99 లో ఉన్న య1.15 కుంటల భూమిని ప్రభుత్వం దళితులకు ఇచ్చిందని, ఆ భూమిని కొందరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, గ్రామానికి చెందిన బాధితులు కాంపాటి రవి, తగరం కొండలరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 1958లో జహీర్ అహ్మద్ అనే ఖమ్మం జిల్లా కలెక్టర్ సర్వే నెంబర్ 99 లో య 1. 15 కుంటల భూమిని కాంపాటి పెద్ద వీరయ్య, కాంపాటి మల్సూర్, తగరం నాగమ్మ, భర్త: వీరయ్య తో పాటు, మరో పది మంది దళిత కుటుంబాలకు ఉచితంగా భూమిని పంపిణీ చేశారని, దీనికి సంబంధించిన వివరాలు రెవెన్యూ రికార్డులలో అనగా పహాణిలో 'సర్కార్ ఆబాదీ' లో అని పొందుపరిచి ఉన్నదని తెలిపారు. ధరణి పోర్టల్ లో కూడా దళితులకు పంపిణీ చేసిన ఇళ్లస్థలాలు అని చూపిస్తున్నాయని, అటువంటి స్థలాన్ని గ్రామానికి చెందిన కుతుంబాక రాజ, కుతుంబాక రవీందర్, (లేటు) కుతుంబాక శ్రీహరి, (లేటు) కుతుంబాక మధుసూదన్ అనే వ్యక్తులు దౌర్జన్యంగా, డాక్యుమెంట్లు లేకుండా ఈ స్థలాన్ని ఆక్రమించి, ఇళ్ళు నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ళు నిర్మించ కూడదని వివి పాలెం గ్రామ కార్యదర్శి మూడు నోటీసులు ఇచ్చారని, పై విషయములన్నీ గ్రామ కార్యదర్శికి, ఎం.పీ.వోకి, తహసీల్దార్ కి, ఆర్డిఓ కి, డి.పి.ఓ కి, కలెక్టర్ గారికి తెలియ పరచినామని వారన్నారు. కాబట్టి ఖమ్మం జిల్లా మంత్రులు అందరికీ, ఎస్సీ కమిషన్ కి, సిసిఎల్ హైదరాబాద్ వారికి, తెలియపరచుటకు ఈ ప్రెస్ మీట్ పెట్టి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా జిల్లా మరియు రాష్ట్ర ప్రజలకు ఈ అన్యాయాన్ని తెలియ పరుస్తున్నామని వారన్నారు.

# జూన్ 14, 15 తేదీలలో సిపిఐ శిక్షణా తరగతులు

- **హాజరు కానున్న కూనంనేని, యుగల్ రాయులు**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**



**ఖమ్మం జూన్ 10 ప్రజా జ్యోతి :** కార్యకర్తల్లో సైద్ధాంతిక రాజకీయ అవగాహన కలిగించేందుకు జూన్ 14, 15 తేదీలలో రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. స్థానిక గిరిప్రసాద్ భవన్లో 14 వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. నూతన లేబర్ కోడ్స్, కార్మిక వర్గం పై ప్రభావం అనే అంశాన్ని ఎండి యూసఫ్ బోధిస్తారని తెలిపారు. 11.30 గంటల నుండి భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నాగపూర్ యూనివర్సిటీ ప్రో? యుగల్ రాయులు బోధిస్తారని ఆయన తెలిపారు. సాయంత్రం కులం, మతం వర్గ పోరాటాలు అనే అంశాన్ని ప్రో? కాశీం ప్రస్తుత రాజకీయ పరిస్థితులు సోషల్ మీడియా అనే అంశాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు బోధిస్తారన్నారు. 16వ తేదీ ఉదయం నూతన సవాళ్లు పార్టీ నిర్మాణం అనే అంశాన్ని బాగం హేమంతరావు బోధిస్తారని ప్రసాద్ తెలిపారు. 15వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు జిల్లా కౌన్సిల్ సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరగనున్నాయన్నారు. ఈ శిక్షణా తరగతులకు ఎంపికైన ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి- మంత్రి ధనసరి అనసూయ







**ఖమ్మం ప్రతినిధి జూన్ 10 ప్రజా జ్యోతి :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీజనల్ వ్యాధుల పట్ల, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి హైదరాబాద్ నుండి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమైనందున వర్షాలు, వరదల వలన నష్టం కలగకుండా ముందస్తుగా శిథిలమైన, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించి వెంటనే కూల్చి వేయాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరదల ధాటికి నివాస గృహాలు మునిగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వలన సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున, త్రాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపరచాలని, పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చెత్త కుప్పలను మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రామాలలో పారిశు ధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీజన్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా పరిషత్ సీఈఓ ఎస్. వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొనీ వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల



**కల్లూరు జూన్ 10(ప్రజా జ్యోతి) :** కల్లూరు పట్టణానికి చెందిన క్రిసెంట్ ఫార్మా అధినేత ఎస్కె జానీమియా ద్వితీయ కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం రాత్రి హైదరాబాద్లో జరిగిన ఈ వేడుకలో తుమ్మల తో పాటు కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, స్థానిక ప్రముఖులు డాక్టర్ పైడిపల్లి రాధాకృష్ణమూర్తి, దోసపాటి భాస్కర్ రావు,చారుగుండ్ల వెంకటేశ్వరరావు, ఎమ్మడి పెద్ద భద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్ ఆయకట్టు కాలువలు సత్వరమే మరమ్మతులు చేయాలి

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఆఫీస్ వద్ద ధర్నా**

**డిఇ శ్రీనివాసరావు కి వినతి**

**వైరా, జూన్ 10 ( ప్రజా జ్యోతి):** వైరా మండలం లో వైరా రిజర్వాయర్ ఆయకట్టు మరియు సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న కాలువలు సత్వరమే మరమ్మతులు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం, రిజర్వాయర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వైరా ఇరిగేషన్ శాఖ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించి ఇరిగేషన్ డిఇ శ్రీనివాసరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాలువలు మరియు పంట కాలువలు నీరు ప్రవహించే పరిస్థితి లేదని ప్రతి సంవత్సరం రైతులు తమ పంటను కాపాడుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చింది అన్నారు, వైరా రిజర్వాయర్ పూర్తి స్థాయిలో నిండిన తర్వాత కాలువలు మరమ్మతు చేసేదాన్ని కంటే వర్షాలు కురవక ముందు ప్రధాన కాలువలు లో పేరుకుపోయిన మట్టి, ఇతర వ్యర్థాలు తొలిగించటము ఈజీ గా ఉంటుంది అని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి హామీ పథకం అమలు రద్దు కావడంతో పంట కాలువలు ఉపాధి హామీ పథకంలో భాగంగా బాగు చేసే అవకాశం లేకుండా పోయింది అని అవసరమైన మేరకు నిధులు కేటాయింపు చేసి సాగర్ ఆయకట్టు, వైరా రిజర్వాయర్ ఆయకట్టు కాలువలు సత్వరమే బాగు చేయాలి అని డిమాండ్ చేశారు. డిఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ పై అధికారులు తో మాట్లాడి కాలువలు సత్వరమే బాగు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం, మాడపాటి మల్లిఖార్జున్, పల్లె బోయిన కృష్ణ,బాజ్జోజ్ రమణ, పారుపల్లి శ్రీనాథ్,సంక్రాంతి నర్సయ్య సంక్రాంతి పురుషోత్తం, పాసంగులపాటి చలపతిరావు రైతులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష లీకేజీ పై సుప్రీమ్ కోర్ట్ సిట్టింగ్ జడ్జి తో సమగ్ర విచారణ జరిపించాలిటీఎస్ ఎస్ ఏ.

**ఖమ్మం టౌన్ జూన్ 10 ప్రజాజ్యోతి:** విద్యార్థుల జీవితలతో ఆడుకుంటున్న ప్రభుత్వాలు విద్యార్థుల కు న్యాయం చెయ్యాలి. నీట్ లీకేజ్ బాధితుల ను కఠినంగా శిక్షించాలి టీఎస్ఎస్ఏ తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఫౌండర్ వర్కింగ్ ప్రెసిడెంట్, మహేశ్, దమళ్ళ సత్యం.



దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలకు కారణం అవుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి తో సమగ్ర విచారణ జరిపించాలని టాస్క్ ఫోర్స్ కమిటీ ని ఏర్పాటు చేయాలనీ, టీ ఎస్ ఎస్ ఏ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం ప్రభుత్వాన్ని కోరారు. ఈ నీట్లీకేజ్ పై, సత్యం మాట్లాడుతూ మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది.సుమారు దేశవ్యాప్తంగా 23 నుండి 25 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థిని తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ అనేక రాష్ట్ర ల ముఖ్యమంత్రులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాలు, అనేక మార్లు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం ద్వారా లక్షలది మంది ప్రతిభగల విద్యార్థులు, దళిత గిరిజన వెనకబడిన విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని టీఎస్-ఎస్ఏ వారు కోరినారు లీకేజ్ బాధితులు ఎంతటి బడా బాబులైన కఠినంగా శిక్షించాలి అని, టీ ఎస్ ఎస్ ఏ రాష్ట్రనాయకత్వం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.?

# వైరా మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ సంస్థల కొరకు స్థల పరిశీలన

**వైరా, జూన్ 10 ( ప్రజా జ్యోతి):** వైరా మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు గాను అభివృద్ధి కార్యక్రమాలకు



స్థల సేకరణ కొరకు అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్న స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. తద్వారా వైరా నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నర్సింగ్ కాలేజ్, పారామెడికల్, డిగ్రీ కాలేజ్, ఇంటర్నేషనల్ స్కూల్స్, నిర్మాణం కొరకు భూసేకరణ చేస్తున్నాం, తద్వారా వైరా నియోజకవర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతుంది. కాబట్టి త్వరితగతనం వీటి పనులను ప్రారంభిస్తామని పూర్తిగా నిర్మాణం అయిపోయాక ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట్ నర్సిరెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కొణిజర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, పాటేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, బోళ్ళ గంగారావు, సూర్యదేవర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# మృగశిర.. చేపల కూర

**కార్తె తొలిరోజు చేపలకు పెరిగిన డిమాండ్**

**కొనుగోలు చేసేందుకు పోటీపడ్డ ప్రజలు**



**ఖమ్మం/కొత్తగూడెం టౌన్, జూన్ 8 :** మండే ఎండకు రోళ్ళు పగిలిపోయే రోహిణి కార్తె నుంచి వర్షాలతో చల్లదనాన్ని ఆహ్వానించే మృగశిర కార్తెలోకి అడుగు పెట్టాం. కార్తె తొలిరోజే వర్షం ఉమ్మడి జిల్లాను పలకరించింది. మృగశిర కార్తె రోజు చేపల కూర తినడం ఆనవాయితీగా వస్తోంది. దానిని కొనసాగిస్తూ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రజలు మృగశిర కార్తె రోజు శనివారం చేపలు కొనేందుకు పోటీపడ్డారు. మార్కెట్లతోపాటు ఎక్కడ చూసినా చేపల విక్రయాలు జోరుగా సాగాయి. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్, డీఆర్డీఏ, కాల్వొడ్డు, గాంధీచౌక్, ముస్తఫా నగర్, ప్రకాశ్‌నగర్, ఇందిరానగర్, ఖానాపురం హవేలి, చర్చి కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో చేపల కొనుగోలుదారులతో సందడి నెలకొంది. కొత్తగూడెం హెడ్డాఫీస్, పెద్దబజార్ రైల్వే స్టేషన్ పక్క సందు, పాల్వంచ, జూలూరుపాడు, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, రుద్రంపూర్‌లోని ప్రధాన సెంటర్లలో చేపలు కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎగబడ్డారు. ఖమ్మంలో తెల్ల చేపలు కిలో ధర రూ.220-250 ఉండగా.. నల్ల చేపలు రూ.400 నుంచి 500 పలికాయి. ఈ ఏడాది జిల్లాలోని పలు ప్రాంతాల్లో చెరువులు ఎండిపోవడంతో వ్యాపారులు ఆంధ్రా నుంచి తీసుకొచ్చి విక్రయాలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం కొన్నిచోట్ల చెరువుల వద్ద సందడి నెలకొంది.

# నీట్ 2024 ను రీ-ఎగ్జామ్ నిర్వహించాలి

**౨-నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీను రద్దు చేయాలి**

**౨-జరిగినటువంటి అవకతవకమైన న్యాయ విచారణ జరిపించారు**

**౨-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్**





**ఖమ్మం జూన్ 10 ప్రజా జ్యోతి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా ఏనిర్వహించిన నీటి పరీక్షలో జరిగిన అవకతవకల పైన పైన విచారణ జరిపించాలని ఖమ్మం నగర కేంద్రంలోని నూతన మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్ మాట్లాడుతూ జూన్ 04న ఎలాంటి హడావుడి లేకుండా దేశంలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెల్లవడుతున్న సమయంలో, నీట్ పరీక్ష ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్.టి.ఎ) ప్రకటించింది. ముందుగా జూన్ 14న అని ప్రకటించి ముందుగానే ఎలాంటి సమాచారం లేకుండా ఫలితాలు వెల్లడించడం పై దేశ వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రధానంగా ఎన్.టి.ఎ ను తీసుకుని వచ్చిన నుండి దాని పారదర్శకత పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత పరీక్షలలో ఎన్.టి.ఎ.చేసిన ఘోర తప్పిదాలను, అవకతవకలు మళ్ళీ పునారావృతం అవుతున్నాయి. ఎంబిబిఎస్-బిడిఎస్ గ్రాడ్యుయేట్ స్థాయి ప్రవేశ పరీక్షలో మొత్తం మార్కులు 720. ప్రతి సరైన సమాధానానికి 4 మార్కులు ఇవ్వబడతాయి, అయితే ప్రతి తప్పు సమాధానానికి మొత్తం నుండి 1 మార్కు తీసివేయబడుతుంది, అయితే సమాధానం లేని ప్రశ్నలు గుర్తించబడవు. అలాంటప్పుడు, 719 మరియు 718 వంటి మార్కులు పొందడం గణితశాస్త్రంలో సాధ్యం కాదు. కానీ అలాంటి సందర్భాలు ఈ ఫలితాల్లో కనిపించాయి. ఈ ఏడాది ఫలితాలు గ్రేస్ మార్కింగ్ కోసం ఎన్ టి ఏ క్యాజువల్‌గా ఒక ప్రకటనలో తెలిపింది. కానీ ఈ ఏడాది పరీక్షకు ముందు ఎన్ టి ఏ ప్రచురించిన మార్గదర్శకాలలో ఎక్కడా ఈ గ్రేస్ మార్కింగ్ పథకం గురించి ప్రస్తావించలేదు. ఒకే పరీక్ష కేంద్రానికి సంబంధించినటువంటి ఎనిమిది మంది విద్యార్థులకు ఆల్ ఇండియా ర్యాంకులు రావడం, అలాగే గుజరాత్ రాష్ట్రంలో ఒక ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీకి సంబంధించినటువంటి యాజమాన్యం





ముందస్తుగానే విద్యార్థుల నుండి పది లక్షల నుండి 20 లక్షలు తీసుకొని పేపర్ లీడ్ చేసినట్లు పాట్నాలో కూడా విద్యార్థుల నుండి 20 నుండి 30 లక్షలు తీసుకొని పేపర్ చేసినట్లు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వేరే రాష్ట్రాలకు పెట్టినటువంటి పేపర్ కాకుండా మరొక పేపర్ వచ్చినట్లు ఎన్నో అనుమానాలు దేశవ్యాప్తంగా వస్తా ఉన్నాయి వీటన్నిటి పైన న్యాయవిచారణ జరిపించాలని అంతేకాకుండా, ఒకే సెంటర్ నుండి వరుసగా రోల్ నంబర్లు ఉన్న విద్యార్థులు ఒకే మార్కులను పొందారని ఫిర్యాదులు ఉన్నాయి, యాదృచ్ఛికంగా 720 కి 720 వచ్చాయి. అంటే ఈ ఫలితాలును బట్టి అభ్యర్థులు ఇక నుండి ర్యాంకులు వచ్చిన ఆయా ప్రైవేట్ కాలేజీలలో అడ్మిషన్ తీసుకోవలసి వస్తుంది, ఇది సిలబస్‌లో గణనీయమైన తగ్గింపు వంటి %చీూా% విధానాల కారణంగా. మోదీ ప్రభుత్వ హయాంలో ఎన్ఎంసీ, ఎన్‌టీఏ సంయుక్తంగా వైద్య విద్యను ప్రైవేటీకరించిన తీరు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరం. వైద్య రంగంలో రాష్ట్ర ఆధారిత ఉమ్మడి ప్రవేశ పరీక్ష విధానాన్ని మార్చడం వల్ల అంతులేని అవినీతి జరిగిందన్న వాదన ఇప్పుడు నీట్-యూజీకి సంబంధించి కూడా ముందుకు వస్తోంది. ఈ ఘటనపై తక్షణమే పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డిమాండ్ చేస్తోంది. రద్దు చేయాలని మరియు ఇప్పటి వరకు దాని స్కామ్‌లన్నింటినీ విచారించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. %చీూా% ద్వారా విద్య కేంద్రీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని దేశవ్యాప్తంగా విద్యార్థి సమాజానికి పిలుపునిస్తుందని. సమగ్రమైన విచారణ జరిపించి ,రీ - ఎగ్జామ్ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు నాయకులు కీర్తన, నవ్య, అనుష ,శివాని, భావన, గంగోత్రి తదితరులు పాల్గొన్నారు.